నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 5 | సంచిక: 26 | శుక్రవారం, 26 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-





# మరణ.. మృదంగం

## వెనుజువెలాలో భారీ భూకంపం

### ఇప్పటికే 10,000 మంది మృతి

- నగరాలు, పట్టణాల్లో కుప్పకూలిన ఇళ్లు, భవనాలు
- మరణాల సంఖ్య లక్ష దాటవచ్చని అంచనా
- మట్టి దిబ్బగా మారిన దేశ రాజధాని కారకాస్
- అత్యవసర పరిస్థితి విధింపు.. కొనసాగుతున్న సహాయక చర్యలు
- సహాయం కోసం రంగంలోకి దిగిన అంతర్జాతీయ సమాజం



జాతీయ సెలవు దినం కావడంతో, సాయంత్రం వేళ అందరూ కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నారు. అప్పుడే ఒక అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. కేవలం నిమిషం వ్యవధిలోనే వారి నవ్వులను చిదిమేసింది. దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో పిశాచ భూకంపం ఒకటి విరుచుకుపడింది. రెండు విడతలుగా కేవలం 65 సెకన్ల పాటు వచ్చిన ఎర్త్ క్వేక్ కు పలు నగరాలు, పట్టణాల్లో లక్షలాది ఇళ్లు, భవనాలు కుప్పకూలాయి. అమెరికాకు చెందిన సంస్థ అంచనా ప్రకారం ఈ ఘోర భూకంపంలో దాదాపుగా 10వేల మంది ప్రజలు మరణించి ఉండొచ్చన్న అంచనాలు భయాన్ని కలిగిస్తున్నాయి.

### జపాన్ లోనూ.. భూకంపం

- రెండు విడతలుగా భూ ప్రకంపనలు
- రిక్టర్ స్కేల్‌పై 6.9/ 7.2గా నమోదు
- స్వల్పంగా ఆస్తి నష్టం

## నేడు కర్నాటకకు సీఎం



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కర్ణాటకలో పర్యటించనున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కర్నాటకలోని విజయనగర జిల్లా హోస్పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాశయానికి నూతనంగా ఏర్పాటు చేసిన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరు కానున్నారు. కర్నాటక ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎం ఈ పర్యటనకు వెళ్తున్నట్టుగా గా సమాచారం. ఇదే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కూడా హాజరుకానున్నట్టు తెలిసింది. తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ ఏడాది క్రితం కొట్టుకుపోయింది. దాంతో కర్నాటక ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మొత్తం 33 స్పిల్‌వే గేట్లను అమర్చింది. తుంగభద్ర బోర్డు పరిధిలో తెలంగాణ, కర్నాటక, ఏపీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లనున్నారు. ఈ పర్యటన అంతర్రాష్ట్ర జల సంబంధాల బలోపేతానికి, ఆర్డీఎస్ వంటి పెండింగ్ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారానికి వేదికగా మారే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## సర్ ప్రక్రియతో తెలంగాణలో ఒక్క ఓటు కూడా తొలగిపోవద్దు: మంత్రి పొన్నం



**బంజారాహిల్స్: వాస్తవ తెలంగాణ** ఖైరతాబాద్ నియోజకవర్గంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 7 వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో గురువారం నుండి ప్రారంభమైన (ఓటరు సవరణ ప్రక్రియ)ను స్థానిక ప్రజలకు బిఎల్‌ఏ, బిఎల్వోలతో కలిసి హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఓటరు సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా లేకపోతే ఓటు తొలగిపోయే అవకాశం ఉందన్నారు. బిఎల్‌ఓలు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారం నింపి ఇవ్వాలని, అప్పుడే ఓటు తొలగకుండా ఉంటుందని చెప్పారు. (మిగతా 4లో..)

## విద్యార్థుల చదువుల కోసం పెండ్లి ఖర్చులు మళ్లింపు

- **అనవసర ఖర్చులు తగ్గించి రూ.50 లక్షల సహాయం**
- **అనాథ, ప్రతిభావంతులైన వారికి మద్దతుగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం**
- **అబ్దుల్ ముఖీత్ చందా సామాజిక బాధ్యతకు నిదర్శనం : కేటీఆర్**



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** విద్యార్థుల చదువు కోసం పెండి ఖర్చులను మళ్లించిన బీఆర్ఎస్ నాయకుడు అబ్దుల్ ముఖీత్ చందాను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. వివాహ వేడుకల్లో విపరీతమైన అలంకరణలు, అనవసర ఖర్చులకు స్వస్తి పలికి విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.50 లక్షల సహాయం విరాళంగా అందించారు. అనాథ, ప్రతిభావంతులైన విద్యార్థులకు మద్దతుగా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం హైదరాబాద్ లో అబ్దుల్ ముఖీత్ చందా... కేటీఆర్‌ను కలిశారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం డబ్బును వెచ్చించాలని అబ్దుల్ ముఖీత్ చందా, ఆయన కుటుంబం నిర్ణయించుకోవడం అభినందనీయమని కేటీఆర్ అన్నారు. సర్ సయ్యద్ సొసైటీ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న అనాథ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని వివరించారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థుల ఒక విద్యా సంవత్సరపు ట్యూషన్ ఫీజును చెల్లించడం ద్వారా, వారు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువు కొనసాగేలా చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా, సర్ సయ్యద్ సొసైటీ విజ్ఞప్తి మేరకు పలు విద్యాసంస్థలు ట్యూషన్ ఫీజులో 50 శాతం రాయితీని ప్రకటించాయని చెప్పారు. ఈ ఉమ్మడి కృషి వల్ల మరిన్ని ఎక్కువ మంది విద్యార్థులకు మేలు చేకూరనుందని వివరించారు. ఈ కార్యక్రమం అబ్దుల్ ముఖీత్ చందా సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని చెప్పారు.

## క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా

**ములుగు: వాస్తవ తెలంగాణ** క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా చాటుతుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ములుగు క్రీడాకారులు రాణిస్తున్నారని, క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. బుధ వారం ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, కలెక్టర్‌తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోందన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి దేశ విదేశాల్లో ములుగు ఖ్యాతిని చాటుతు న్నారని తెలిపారు. పేదరికం, వెనుకబడిన పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని పిల్లల్లో ఉన్న ప్రతిభ అపారమని, వాలీబాల్, ఆర్చరీ వంటి క్రీడల్లో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అథ్లెటిక్స్ స్టేడియం ఏర్పాటు కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు రూ.4 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయించాలి

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ని మర్యాద పూర్వంగా కలిసిన ఉద్యమనాయకులు



**వాస్తవతెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్/.** తెలంగాణ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త పిట్టల రవీందర్ బుధవారం నాడు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మరియు క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యమకారులను గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పిట్టల రవీందర్ ఎమ్మెల్యేను కోరారు. ఈ అంశంపై అందరి అభిప్రాయాలను క్రోడీకరించి, ప్రభుత్వం నియమించిన 'ఉద్యమకారుల గుర్తింపు కమిటీ'కి తగు సూచనలు, సలహాలతో పాటు ఒక సమగ్రమైన నివేదికను అందజేస్తామని శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. అవసరమైతే మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులందరినీ సమావేశపరిచి వారి నుండి సూచనలు, సలహాలు మరియు అభిప్రాయాలను సేకరిస్తానని శాసనసభ్యులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ వెలువరించిన "తెలంగాణ రాష్ట్ర సాధన–ఉద్యమ డైరీ" నీ ఎమ్మెల్యేకు బహూకరించారు. అల్వాల్ జెఏసి అధ్యక్షులు, సీనియర్ ఉద్యమకారుడు పటోళ్ల సురేందర్ రెడ్డి కూడా పిట్టల రవీందర్ తో పాటు ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రమాదంలో ప్రభుత్వ భూములు శిఖం భూమి కబ్జా చేసిందెవరు కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..






**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్..** నారాయణఖేడ్ నియోజకవర్గ పెద్దశంకరంపేట్ మండలం తిరుమలపూర్ ఎర్రకుంట చెరువులోని 258 సర్వే నంబర్ లోని 2:27 ఎకరాల కొట్లాది రూపాయల విలువైన శిఖం భూమి పూర్తిగా అన్యాక్రాంతం అయ్యింది. పెద్దశంకరంపేటకు చెందిన కొందరు బడాబాబులు 256 మరియు నశీబర్లలోని పట్టా భూములను చేయించి 258 సర్వే నంబర్ లోని పొజిషన్ చూపించి అమ్మేశారు. శిఖం అక్రమ నిర్మాణాలు జరుగడానికి గత తర్వాత ప్రస్తుత ప్రభుత్వంలో బడా బాబులుగా చెలామణి అవుతున్న వారు, బడా వ్యాపారవేత్తలే కారమని ప్రజాప్రతినిధులు,నాయకులకు,257 సర్వే నెంబర్ కు సంబంధించిన ప్రజలకు తెలుసు. కోట్లాది రూపాయల విలువైన భూములు బహిరంగగానే కబ్జాకు గురవుతున్న ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే దర్జాగా శిఖం భూమిని అమ్మేశారు. అక్రమార్కులు, అధికారులు ఎవరైనా అటువైపు తొంగిచూస్తే ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని అధికారులు అటువైపు రాకుండా ఆదేశించిన సందర్భాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం శిఖం భూమిలో కొట్లాది రూపాయల విలువైన బహుళ అంతస్థుల భవనాలు, అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు వెలిశాయి. శిఖం భూమిలో పద్మాలయ నర్సింగ్ హోం 464 స్క్వేర్ యాడ్స్, మరో 223 స్క్వేర్ యాడ్స్,గడ్డం వెంకటేశం 99 స్క్వేర్ యాడ్స్, నర్వ జ్యోతి, గంగారంలు 98 స్క్వేర్ యాడ్స్, కొమ్ము వీరేశం, కోయిలకొండ సుధాకర్ లు 146 స్క్వేర్ యాడ్స్, కోయిలకొండ సుధాకర్ 226 స్క్వేర్ యాడ్స్, నారాయణ 91 స్క్వేర్ యాడ్స్, దొడ్ల కిరణ్ 225 స్క్వేర్ యాడ్స్ శిఖం భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. శిఖం భూమిని సర్వే చేసి నిజనిజాలు తేల్చాలని మెదక్ జిల్లా కలెక్టర్ సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ అధికా రులకు ఆదేశాలు జారీ చేసిన ఎవ్వరూ అటువైపు తొంగి చూడడం లేదు. ఏది ఏమైనా ప్రభుత్వ, ప్రజాధనాన్ని కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడంతో అక్రమార్కులు భూ బకాసు రుల్లా బరితెగిస్తున్నారు. కాగా తప్పు చేసిన వారికి తప్పుకు సహకరించిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందని శంకరంపేట ప్రజలు చట్టంపై తమకున్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# లలితా త్రిపుర సుందరీ దేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనండి..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణ్ ఖేడ్ పట్టణంలోని మానూర్ చౌరస్తాలో గల శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి ఆలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఈనెల 26,27 తేదీలలో నిర్వహించనున్నామని ఆలయ వ్యవస్థాపక పురోహితులు శ్రీ పంతులు అన్నారు. గురువారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బ్రహ్మశ్రీ గురు రాజ్ శర్మ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. శుక్ర,శనివారం రెండు రోజులపాటు స్థానిక శ్రీ లలితాదేవి శ్రీ చక్రపీఠ ఆలయంలో ప్రధను వార్షికోత్సవాన్ని పురస్కనించుకొని నవ చండి పారాయణ,పూర్వక రుద్ర చండీ హోమము మరియు మహాకుంభాభిషేక కార్యక్రమాన్ని లోక కళ్యాణార్థం నిర్వహించనున్నారు. కావున సమస్త భక్తులు ఈ రెండు రోజులపాటు జరుగు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని లలితా త్రిపుర సుందరీ దేవి కృపా కటాక్షాలను పొందాలన్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాది

**ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు**

**చిలకనగర్400 బూత్ లో"సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీఆర్**





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (సర్) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాదిగా మారుతుందన్నారు. సర్ తో నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలి సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో గురువారం ప్రారంభమైన సర్ ను పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పరిధిలోని చిలకనగర్ లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి బీఎల్ఓలకు, బీఎల్ఏలకు తగు సూచనలు చేశారు." సర్" ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత రాష్ట్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ ఆదేశాల మేరకు మనం ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమన్నారు. పారదర్శకంగా – నిష్పక్షపాతంగా" సర్" సవరణ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో సర్ "ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేలా మన బి ఎల్ ఏ లు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలని కోరారు. అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునేలా మన ఏజెంట్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మనం సహాయపడాలన్నారు. బాధ్యతలు మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతి బూత్ పరిధిలో ఇళ్లను సందర్శించి ఓట్ల వివరాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్,బి ఎల్ ఏ మంచాల రఘు ,మహేందర్ ముదిరాజ్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ఆర్డీవో రమాదేవి



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:–** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేస్తున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు.మెదక్ మండలంలోని ర్యాలమడుగు గ్రామంలో గురువారం ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఫారమ్‌లను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూరింపజేసి తిరిగి సేకరిస్తారని వివరించారు.ఒకవేళ ఫారమ్ అందని ఓటర్లు భారత ఎన్నికల సంఘం ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఎన్యూమరేషన్ ఫారమ్‌ను సమర్పించుకోవచ్చని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, గ్రామ సర్పంచ్ ఈగ.రవి,బీఎల్‌వో సుజాత,వార్డు సభ్యులు బీరయ్య, వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రతి అడుగులోనూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం లో కాప్రా డివిజన్ లో గురువారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధేషాలు నిర్వహించిన( సర్) కార్యక్రమంలో మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , మాజీ కార్పరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ,కాప్రా డివిజన్ అధ్యక్షుడు కొబ్బనూరి నాగశేషు, ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించగా, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ అధికారి కుమార్ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. "ప్రతి ఓటు విలువైనది... బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం అని మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మరియు కాంగ్రెస్ నాయకులు అన్నారు.



# సర్ "కార్యక్రమం లో ఓటరు జాబితా ను సమీక్షించినా డిసి వాణి రెడ్డి అధికారులు




**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) 2026 కార్యక్రమంలో భాగంగా, డిప్యూటీ కమిషనర్ (డీసీ) వాణి రెడ్డి, ఘటకేసర్ సర్కిల్–06 లోని ఘట్కేసర్ వార్డులో క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ (ఏ ఎం సి), పర్యవేక్షక అధికారులు, బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బి ఎల్ ఏ లు), బూత్ లెవెల్ ఏజెంట్లతో (బి ఎల్ ఏ లు) కలిసి వెళ్లిన డిప్యూటీ కమిషనర్ ఓటరు జాబితాలను సమీక్షించారు. అలాగే అధికారిక ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించడంతో పాటు, ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి ఇంటింటి ధృవీకరణ డ్రైవ్‌ల సమయంలో స్థానిక నివాసితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి , ఏఎంసీ వెంకటేశం ,ఏఎంసీ వేణుగోపాల్, మరియు బిఎల్‌ఓ సూపర్వైజర్లు బిఎల్‌ఓ లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 278వ డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీ రాం నగర్--బి, ఎమ్ ఎఫ్ ఫంక్షనల్ హాల్ ప్రాంతంలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వారు వెంటనే స్పందించి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ.55 లక్షలతో మొత్తం 8 సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించి, వాటి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ సెక్రటరీ లాయక్, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, సతీష్ బాబు, మాయిన్ భాయ్, కాలనీ అధ్యక్షులు మస్జీద్ భాయ్, హరీష్, ఆఫ్జాల్, శ్రీనివాస్ రావు, రహీమ్, ఖలీమ్, అజయ్, పాషా మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఇసోజీపేట లో ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారమ్ ల పంపిణీ




**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్.** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్. ఐ .ఆర్) కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు ) ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల ఎన్యూమరేషన్ పారములను పంపిణీ చేస్తున్నట్లు సర్పంచ్ లకుడారం విజేందర్ రెడ్డి తెలిపారు. ఇసోజిపేటలో గురువారం ఎన్యూమరేషన్ పారమూరుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 25 నుండి జూలై 24 వరకు బి .ఎల్ .వో.లు ఇంటింటికి తిరుగుతూ పారములను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూరింపజేసి తిరిగి సేకరిస్తారని వివరించారు. ఒకవేళ పరమ్ అందని ఓటర్లు భారత ఎన్నికల సంఘం ద్వారా ఆన్లైన్లో కూడా ఎన్యూమరేషన్ ప్రారంభం సమర్పించుకోవచ్చని తెలిపారు. ఎస్. ఐ .ఆర్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఉప సర్పంచ్ బేగరీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని స్వేచ్ఛయుత. నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం ఎస్.ఐ.ఆర్.2026లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఓటర్ జాబితా కచ్చితత్వం పై ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. 18 ఏళ్లు పూర్తయిన యువతి. యువకులు ఓటరుగా నమోదు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేర్ల దశరథ రెడ్డి. మాజీ ఎం.పీ.టీ.సీ నాయకుని రవికుమార్. కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు శివనోళ్ల గణపతి. బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు బొంతిరెడ్డిగారి నారాయణరెడ్డి. మాజీ ఉపసర్పంచ్ చాకలి ఎల్లయ్యా. బి.ఎల్ .ఓ. చేర్ల గంగ తదితరులు పాల్గొన్నారు.

# అతి ఘనంగా జరిగిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు ....

## శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కూకట్పల్లి ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని పాపిరెడ్డి నగర్ రోడ్ నెంబర్ 13 బి బ్లాక్ తన కార్యాలయం వద్ద బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు కార్యకర్తల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి వారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క కార్మికుడికి ,కార్యకర్తలకు, అభిమానులకు, మీడియా మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి రవి అని కొనియాడారు, సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు పొందిన వ్యక్తి, ప్రజల శ్రేయస్సు కోసం ఎంతో శ్రమిస్తున్నాడని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీతగా ఎన్నో సేవలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# బ్రిక్స్ అంతర్జాతీయ యువజన సదస్సులో పాల్గొన్న తార కళాశాల పూర్వ విద్యార్థి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన కళాశాల పూర్వ విద్యార్థి సిహెచ్ రాకేష్ బ్రిక్స్ అంతర్జాతీయ యువజన సదస్సులో పాల్గొనడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు భారతదేశం బ్రిక్స్ 2026 అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలుక్రీడల మంత్రిత్వ శాఖ మరియు మై భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిక్స్ యువజన థీమాటిక్ సెషన్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించి తారా కళాశాల పూర్వ విద్యార్థి సిహెచ్ రాకేష్ ఆన్లైన్ వేదికగా 24 మే 2026న అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్నారు అని భారతదేశం తరపున ఎంపికైన నలుగురు యువ ప్రతినిధుల్లో రాకేష్ ఒకరిని తెలిపినారు. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ వీ దీష్టుతీఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్రిక్స్కు చెందిన పది దేశాల యువ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో శ్రీ రాకేష్ చిట్కెల విద్య వ్యవస్థాపకత మరియు భవిష్యత్ సిద్ధతఅనే అంశంపై ప్రసంగించి అందరి మన్ననలను పొందడము దేశానికే గర్వకారణమని ప్రధానంగా కళాశాలకు గర్వకారణమని తెలిపినారు. యువతకు నాణ్యమైన విద్య నైపుణ్యాభివృద్ధిఆవిష్కరణలు మరియు వ్యవస్థాపక అవకాశాల ప్రాముఖ్యతపై రాకేష్ ప్రసంగిస్తూ మాట్లాడుతూఅంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. యువత సాధికారత ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ సహకారం ద్వారా మెరుగైన భవిష్యత్తును నిర్మించవచ్చునని యువత అన్ని దేశాల అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే



అన్ని రంగాలలో ఆదేశాలు ఉన్నత స్థాయికి చేరడానికి అవకాశం ఉందని ఈ అంతర్జాతీయ సమావేశంలోతన అభిప్రాయాలను తెలపడం జరిగింది ఈ కార్యక్రమములు కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్ కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొంటూ తమ కళాశాల పూర్వ విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారుభారతదేశం బ్రిక్స్ 2026 అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంగా నిర్వహించనున్న బ్రిక్స్ యువజన థీమాటిక్ సెషన్లో దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు శ్రీ రాకేష్ చిట్కెల ఎంపికయ్యారుభారతదేశం తరఫున ఎంపికైన నలుగురు యువ ప్రతినిధుల్లో ఆయన ఒకరుయువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ మై భారత్ యుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బ్రిక్స్కు చెందిన పది దేశాల యువ ప్రతినిధులు పాల్గొననున్నారుఈసమావేశంలో శ్రీ రాకేష్ చిట్కెల విద్య వ్యవస్థాపకత మరియు భవిష్యత్ సిద్ధతఅనేఅంశంపై ప్రసంగించనున్నారుయువతకు నాణ్యమైన విద్య నైపుణ్యాభివృద్ధిఆవిష్కరణలు మరియు వ్యవస్థాపక అవకాశాల ప్రాముఖ్యతపై ఆయన తన అభిప్రాయాలనుపంచుకోనున్నారు.ఈ సందర్భంగా శ్రీఆరాకేష్ చిట్కెలమాట్లాడుతూ అంతర్జాతీయవేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. యువత సాధికారత, ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ సహకారం ద్వారా మెరుగైన భవిష్యత్తును నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# మేడ్చల్ డివిజన్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ - మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ భరోసా



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్.** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్లలో ఎస్ హెచ్ జి మెంబర్ ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందిస్తామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్



కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ, పట్టణంలోని ప్రాథమిక బాలికల పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ స్ఫూర్తితో ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం,కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత గౌరవం స్థానం ఉంటుంది,మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేసి చూపించాం, త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తాం, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి రూ.500 గ్యాస్ సిలిండర్ తో ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి వందలాది మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వప్న, బాలమణి, జయమ్మ, అనిత, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుత్తడి నర్సింగ్ రావు,పెగుడ శ్యాంరావ్, చెవిటి అవినాష్,మహమ్మద్ అమీర్, అష్రఫ్,కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి :–** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.గురువారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, హరితహారం కింద మొక్కల నాటకం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈసమావేశంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్,తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మరణ.. మృదంగం

## వెనుజువెలాలో భారీ భూకంపం



- ఇప్పటికే 10 వేల మంది మృతి
- మరణాల సంఖ్య లక్ష దాటవచ్చని అంచనా
- నగరాలు, పట్టణాల్లో కుప్పకూలిన ఇళ్లు, భవనాలు
- మట్టి దిబ్బగా మారిన దేశ రాజధాని కారకాస్
- అత్యవసర పరిస్థితి విధింపు.. కొనసాగుతున్న సహాయక చర్యలు
- సహాయం కోసం రంగంలోకి దిగిన అంతర్జాతీయ సమాజం

**వాస్తవ తెలంగాణ** జాతీయ సెలవు దినం కావడంతో, సాయంత్రం వేళ అందరూ కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నారు. అప్పుడే ఒక అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. కేవలం నిమిషం వ్యవధిలోనే వారి నవ్వులను చిదిమేసింది. దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో పిశాచ భూకంపం ఒకటి విరుచుకుపడింది. రెండు విడతలుగా కేవలం 65 సెకన్ల పాటు వచ్చిన ఎర్త్ క్వాక్ కు పలు నగరాలు, పట్టణాల్లో లక్షలాది ఇళ్లు, భవనాలు కుప్పకూలాయి. అమెకాకు చెందిన సంస్థ అంచనా ప్రకారం ఈ ఘోర భూకంపంలో దాదాపుగా 10వేల మంది ప్రజలు మరణించి ఉండొచ్చన్న అంచనాలు భయాన్ని కలిగిస్తున్నాయి. అదే సమయంలో తాజా తీవ్రతను చూస్తే.. లక్ష మంది ప్రాణాలు బలైనా ఆశ్చర్యపోనక్కర్లేదన్న మాట వినిపిస్తోంది. దీనికి కారణం బలంగా ఏర్పడిన రెండు భూకంపాలుగా చెబుతున్నారు. షాకింగ్ నిజం ఏమంటే.. వెనెజువెలా చరిత్రలో 1967లో చోటు చేసుకున్న అత్యంత తీవ్రమైన భూకంపం కంటే ఇది ప్రమాదకరమైనదిగా అక్కడి వారు చెబుతున్నారు.



### దేశంలో అత్యవసర పరిస్థితి

తాజా భూకంప తీవ్రత ఆ దేశం మొత్తాన్నే కాదు పొరుగుదేశమైన కొలంబియా రాజధాని బొగోటా వరకు ప్రకంపనలు చోటు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. కాగా, వెనెజువెలా ప్రభుత్వం మరణాల సంఖ్యను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెస్ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇక సహాయ కార్యక్రమాలలో పాల్గొనేందుకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫ్రాన్స్ లు రెడీ అయ్యాయి.. ఆ దేశానికి అత్యవసర సేవలందించే సిబ్బందిని విమానాలలో అక్కడికి తరలిస్తున్నారు.

### రెండు విడతలుగా..

భారతకాలమానం ప్రకారం ఈ ఉదయం (గురువారం) 3.34 గంటలకు తొలి భూకంపం చోటు చేసుకుంది. వెనెజువెలా దేశ కాలమానం ప్రకారం జూన్ 24 (బుధవారం) సాయంత్రం 6.04 గంటల సమయంలో తొలి భూకంపం సంభవించింది. వెనెజువెలా కంటే భారత కాలమానం 9.30గంటలు ముందు ఉంటుందన్న విషయం తెలిసిందే. తొలి ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేల్ మీద 7.1గా నమోదైతే.. సరిగ్గా 40 సెకన్ల తర్వాత చోటు చేసుకున్న రెండో భూకంప తీవ్రత మొదటి దానికి మించి రిక్టర్ స్కేల్ మీద 7.5గా నమోదైంది. భూమికి కేవలం 10 నుంచి 13 కి.మీ. లోతులోనే తాజా భూకంపం చోటు చేసుకోవటంతో విధ్వంస తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. వెనెజువెలా రాజధాని కారకాస్ కు పశ్చిమంగా సుమారు 160 కి.మీ. దూరంలోని కరీబియన్ తీర ప్రాంతం మొరోన్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లుగా నమోదైంది.

### కుప్పకూలిన భవనాలు... భయంతో ప్రజలు పరుగులు

పిశాచి భూకంప తీవ్రత కారణంగా ఆ దేశ రాజధాని కారకాస్ లోని అల్టామిరా తదితర ప్రాంతాల్లోని పలు బహుళ అంతస్తుల భవనాలు.. నివాస సముదాయాలు పేకమేడల్లా కూలిపోయాయి. దీంతో భారీ ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. భూకంపం ధాటికి అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా.. ఇంటర్నెట్ సరఫరా సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కారకాస్ ఎయిర్ పోర్టులో రన్ వే.. విమానాశ్రయంలోని భవనాలు దెబ్బ తినటంతో విమాన సర్వీసుల్ని తాత్కాలికంగా నిలిపివేశారు. తీర ప్రాంతం వెంట భూకంపం రావటంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు.

### కొనసాగుతున్న సహాయక చర్యలు

భూకంపాల ప్రభావంతో అనేక భవనాలు కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. గాయపడిన వారి సంఖ్య, మృతుల సంఖ్యపై ప్రభుత్వం ఇంకా అధికారిక వివరాలు వెల్లడించలేదు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### విమానాశ్రయం మూసివేత..

భూకంపాల కారణంగా మైక్వెటియాలోని సిమోన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నష్టం వాటిల్లింది. దీంతో విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మరమ్మతుల పనులు పూర్తయ్యే వరకు దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు అంతరాయం కలిగే అవకాశం ఉంది. అలాగే విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలలకు కొన్ని రోజుల పాటు సెలవులు ప్రకటించారు.

## జపాన్‌లోనూ భూకంపం

- రెండు విడతలుగా భూ ప్రకంపనలు
- రిక్టర్ స్కేల్ పై 6.9/ 7.2 గా నమోదు
- స్వల్పంగా ఆస్తి నష్టం
- కొన్ని గంటలు ప్రజా రవాణా వ్యవస్థకు అంతరాయం

**క్రైమ్ బ్యూరో, ఆంధ్రప్రభ** : ఉత్తర జపాన్ తీరంలో గురువారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. మొదట దీని తీవ్రతను 6.9గా పేర్కొన్నప్పటికీ.. జపాన్ వాతావరణ సంస్థ ఆ తర్వాత దీనిని 7.2 తీవ్రతగా సవరించింది. హోన్షు ప్రధాన ద్వీపంలోని ఇవాటే ప్రిఫెక్చర్ తీరంలో భూగర్భంలో 44 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఈ భూకంపం కారణంగా ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. భూకంపం ధాటికి వందల మైళ్ల దూరంలో ఉన్న జపాన్ రాజధాని టోక్యోను కూడా ప్రకంపనలు తాకాయి. ఆమోరి ప్రిఫెక్చర్‌లోని హచినోహె ప్రాంతంలో జపాన్ తీవ్రత స్కేలు (షిండో) ప్రకారం 'అప్పర్ సిక్స్'స్థాయి ప్రకంపనలు నమోదయ్యాయి. ఈ స్థాయిలో వణుకు ఉంటే మనుషులు ఆధారం లేకుండా నిలబడలేరు. భూకంపం కారణంగా ఇళ్లలోని వంట సామగ్రి కిందపడిపోవడం, దుకాణాల్లోని వస్తువులు చెల్లాచెదురు కావడం, భవనాల సీలింగ్‌లు పాక్షికంగా దెబ్బతినడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. రవాణా, ప్రజా



సేవలకు ఈ ప్రకంపనల వల్ల కొంత అంతరాయం కలిగింది. కొన్ని షింకన్‌సేన్ బుల్లెట్ రైలు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయగా.. కొన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. లిఫ్టులలో ప్రజలు ఇరుక్కుపోవడం, ఆటోమేటిక్ తలుపులు పనిచేయకపోవడం, ఓ ట్యాంకర్ ట్రక్కు బోల్తా పడటం వంటి ఫిర్యాదులు అగ్నిమాపక శాఖకు అందాయి. అయినప్పటికీ ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణనష్టం లేదా భారీ ఆస్తి నష్టం జరిగినట్లు నివేదికలు రాలేదని ప్రభుత్వ ముఖ్య ప్రతినిధి మినోరు కిహారా వెల్లడించారు. అలాగే ఈ ప్రాంతంలోని అణు విద్యుత్ కేంద్రాల్లో ఎలాంటి అసాధారణ పరిస్థితులు తలెత్తలేదని అధికారులు స్పష్టం చేశారు.

## సర్ ప్రక్రియతో తెలంగాణలో ఒక్క ఓటు కూడా తొలగిపోవద్దు: మంత్రి పొన్నం

ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నియమించిన బిఎల్ఏ, బిఎల్వోలతో పాటు ప్రతి ఒక్కరిపై ఉండదన్నారు. ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 గురువారం నుంచి జూలై 24 వరకు ూ×= ప్రక్రియ కొనసాగనుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల పోలింగ్ స్టేషన్లలో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఓ లను నియమించిందని గుర్తు చేస్తూ.. బీఎల్ఏ, బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఓటరు సవరణ ప్రక్రియలో అర్హత ఉన్న వారిని నమోదు చేస్తూనే ఒక్క ఓటు కూడా తొలగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.ఇటీవల ఎన్నికలు జరిగిన బెంగాల్, తమిళనాడులో లక్షలాది ఓట్లు తొలగించిన విషయాన్ని గుర్తు చేస్తూ.. అలాంటి పరిస్థితి తెలంగాణలో రావద్దని, ప్రతి ఒక్కరూ తమకెందుకు అని అనుకోవద్దని అన్నారు. సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 2002 ప్రకారం తెలంగాణలో కోటి ఓటర్లు ఉన్నరనీ, తెలంగాణలో గ్రామ స్థాయి ఉన్న కార్యకర్త నుండి పై వరకు ఒక్క ఓటు కూడా తొలగకుండా చూసుకోవాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ నేతలు ఓటరు సవరణ ప్రక్రియ పై ఎప్పటికప్పుడు మా కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నారని చెప్పారు. 2002 పోలింగ్ ఓటరు లిస్ట్..2025 ఓటరు లిస్ట్ పోల్చి చూడాలనీ, ఓట్లు తొలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ బిఎల్ఎ బిఎల్ఓ లకు సూచించారు.

## మెదక్ జిల్లాలో పార్ట్‌టైం ఉపాధ్యాయుల నియామకం

### ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం..జూలై 6న డెమో, ఇంటర్వ్యూలు

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల పరిధిలో ఖాళీగా ఉన్న పార్ట్‌టైం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. మెదక్, తూప్రాన్, రామాయంపేట, కుల్చారం ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అలాగే టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ (మహిళా) డిగ్రీ కళాశాల, మెదక్‌లో మొత్తం 23 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఖాళీల్లో జూనియర్ లెక్చరర్ పోస్టులు (తెలుగు, ఇంగ్లిష్, బోటనీ), పీజీటీ పోస్టులు (తెలుగు మినహా ఇతర సబ్జెక్టులు), టీజీటీ పోస్టులు



(తెలుగు, హిందీ, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్), ఫిజికల్ డైరెక్టర్, పీఈటీ, లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో నిర్దేశిత విద్యార్హతలు కలిగి ఉండాలని సూచించారు. మహిళా విద్యాసంస్థల్లో నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. 2026-27 విద్యాసంవత్సరానికి పార్ట్‌టైం ప్రతిపాదికన ఈ నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 26 నుంచి జూలై 4 వరకు తమ ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం జూలై 6న ఉదయం 10 గంటలకు మెదక్‌లోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలుర) కళాశాలలో సబ్జెక్టు నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా సమన్వయకర్త అనురాధను 90595 26124 నంబర్‌లో సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## మహిళలు ప్రభుత్వాలకే పన్నులు కట్టే స్థాయికి ఎదగాలి: ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులైన మహిళా సోదరీమణులకు పంపిణీ చేస్తున్న చీరలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం మారేడ్‌పల్లి క్రికెట్ గ్రౌండ్‌లో మెప్మా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మోండా డివిజన్ పరిధిలోని మహిళలకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళా సోదరీమణులకు ప్రభుత్వం అందిస్తున్న చీరలు వారికి మరింత గౌరవం తెచ్చేలాగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని, గత ప్రభుత్వంలా నాసిరకం చీరలను పంపిణీ చేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలను మాత్రమే అందిస్తోందని స్పష్టం చేశారు. మహిళలు ప్రభుత్వాలపై ఆధారపడకుండా, ప్రభుత్వాలకే పన్నులు కట్టే స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు



సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని ఇటీవలే 553 బస్సులను మహిళల ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇప్పించిందని, మహిళా సంఘాలకు గతంలో 5 లక్షలు ఇచ్చే రుణాన్ని 10 లక్షలకు పెంచిందని,రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తోందని,మహిళా సంఘాలు గ్రూపులుగా వ్యాపారం చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వం ప్రోత్సహించి వ్యాపారవేత్తలుగా అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు నరసింహా, దయాకర్, ఆర్పీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, వైష్ణవి యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, గణేష్ టెంపుల్, సుబ్రహ్మణ్య స్వామి టెంపుల్ ల మాజీ ఛైర్మన్లు ప్రభాకర్ యాదవ్, రేపాల వెంకటేశ్వర్లు, స్థానిక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయండి...పేదలను ఆదుకోండి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్..** నారాయణఖేడ్ పట్టణ అభివృద్ధికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పేరిట పేదలకు అన్యాయం చేయవద్దని గురువారం సబ్ కలెక్టర్ ఉమా హారతికి, పట్టణ రోడ్డు వైడనింగ్ బాధితులతో కలిసి మెమోరాండం అందజేశారు. పట్టణ రోడ్డు వైడనింగ్ లో ఇల్లు, షాపింగ్ కాంప్లెక్స్ లు కోల్పోతున్న పేదలకు సరైన న్యాయం చేసిన తర్వాత రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. అయితే ముందుగా పట్టణంలో డ్యామేజ్ అయిన రోడ్లను సరిచేసి, శిథిలావస్థకు చేరుకున్న బైపాస్ పనులు త్వరగా ప్రారంభిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట రోడ్డు వైడనింగ్ బాధితులు ఉన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

**తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.**
**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాబోజిపల్లి గీత హైస్కూల్‌లో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం.**












**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్--మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మెదక్ మండలం మాబోజిపల్లి గీత హైస్కూల్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తును నిర్దేశిస్తుందని, తాత్కాలిక ఆనందం కోసం లేదా చెడు స్నేహాల ప్రభావంతో మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ప్రస్తుతం కొందరు యువత డ్రగ్స్‌తో పాటు పెట్రోల్ వాసన పీల్చడం, వైట్నర్, నెయిల్ పాలిష్ వంటి రసాయన పదార్థాలను దుర్వినియోగం చేస్తూ వ్యసనాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అలవాట్లు మెదడు, గుండె, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపి ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. వ్యసనాలకు గురైన వారిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు సహకరించాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తులు సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కోల్పోయి నేరాల వైపు మళ్లే ప్రమాదం ఉందని తెలిపారు. మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మద్దతుగా నిర్వహించిన మానవహారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, గీత హైస్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి దోపిడీకి.. రేవంత్ అండ

## తెలంగాణ హక్కులు కాలరాస్తున్నారంటూ కవిత ఫైర్

- తెలంగాణ బిడ్డలకే అన్ని ఉద్యోగాలు దక్కాలంటూ డిమాండ్
- గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ ప్రకటన



**వాస్తవ తెలంగాణ** జూలై 2వ తేదీన జరిగే భూ పోరాటాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ స్థానికత విషయంలో మళ్లీ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ఎంఎస్‌మక్తాలో గురువారం ఆమె పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఒకటి నుంచి ఏడోతరగతి వరకు ఎక్కడ చదివినా తెలంగాణలో స్థానికులు అని కోర్టు చెబుతోందని అన్నారు. తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలని.. మన వాళ్ల హక్కులు కాపాడటంలో వెనక్కు తగ్గేదేలేదని స్పష్టం చేశారు.

### జీహెచ్ఎంసీ బరిలో టీఆర్ ఎస్


జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు భూములు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. అనేకమంది ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగ సంఘాలతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోబోతున్నామని అన్నారు. ఈ భూములను పేదవాళ్లకు పంచబోతున్నామని వెల్లడించారు. ఉద్యమకారులకు భూమి ఇవ్వకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని పేర్కొన్నారు.అంబర్‌పేటనియోజకవర్గంలోపోటీచేస్తామనికవిత వెల్లడించారు.

### నీటి హక్కును కోల్పోతాం..

తుంగభద్రలో మన నీటి వాటాకు తూట్లు పొడిచే పనికి సీఎం రేవంత్‌రెడ్డి మద్దతిచ్చారని కవిత ఆరోపించారు. ఆర్డీఎస్ చుట్టూ కర్ణాటక చేపట్టే ప్రాజెక్టులతో మనం నీటి హక్కును కోల్పోతామని చెప్పుకొచ్చారు. మన హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి...కర్ణాటక దోపిడీకి వంత పాడుతున్నారనిఫైర్అయ్యారు.ఆర్డీఎస్మీదనిర్మించే ప్రాజెక్టుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకెళ్లారని ప్రశ్నించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ వద్దకు అఖిలపక్షాన్ని సీఎం తీసుకెళ్లి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అన్యాయం చేయొద్దని కవిత కోరారు.

# టీ స్టాల్‌లో కార్యకర్తలతో ఆత్మీయ భేటీ..

**యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి..**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ మండలం మంబోజిపల్లి చౌరస్తా వద్ద గల ఓ టీ స్టాల్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు.కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్న కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, ప్రజలకు పార్టీ కార్యక్రమాలను మరింత చేరువ చేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై నాయకులు, కార్యకర్తలతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాగారం ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం:



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు అరిందం విచ్చేసినారు. వారు మాట్లాడుతూ మన శరీరం ఆరోగ్యంగా, శ్వాస తీసుకోవడం సులభంగా ఉండేలా యోగా చేస్తుంది అని వివరించారు. యోగా శిక్షకులు కోటం రాజు విద్యార్థులకు ప్రాణాయామములు, ఆసనాలు వేయించినారు. ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్ కుమార్,శ్రీదేవి, సుమతి,మాలోత్ నాయక్, వందన, అజీజ్ అహ్మద్, రఘు ఏ.సంధ్యా రాణి, బీ సంధ్యా రాణి, రమా సత్యశ్రీ,సరిత,పాండురంగారెడ్డి, గాయత్రీ, సుప్రజ, సంజయ్ రాణీ కౌసల్య, పద్మా, కమల విద్యా వాలంటీర్ స్వప్న పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తాత్కాలికంగా మరమ్మత్తులు

**రాత్రి పగలు వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయి రాఘవేంద్ర కాలనీ (హనుమాన్ నగర్ )బస్తీలో**



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం రాఘవేంద్ర కాలనీ హనుమాన్ నగర్ బస్తీలో సంవత్సరాల తరబడి పగలు రాత్రి నిరంతరాయంగా వెలుగుతున్న విద్యుత్ దీపాలు స్థానిక బస్తీ వాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలు తరబడి విద్యుత్ దీపాలు రాత్రి పగలు వెలుగుతూనే ఉంటాయని సంబంధించి అధికారులకు తెలిపిన పట్టించుకోని పరిస్థితి దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం విద్యుత్ వృధా కావడం ఎన్నో రకాలుగా నష్టం కలుగుతుందన్నారు వర్షాకాలంలో ఈదురు గాలులకు విద్యుత్ తీగలు ఒక్కదానికి ఒకటి తగులు కొని ఫ్యాన్ లు లైట్లు టీవీ లు కాలిపోయిన పరిస్థితి ఏర్పడుతున్నాయి విద్యుత్ సరఫరా తీగలు భద్రత ప్రమాణాల ప్రకారం నిర్దిష్ట ఎత్తులో ఉండటం అత్యంత అవసరం విద్యుత్ తీగలు భూమి నుండి కనీసం సుమారు 5 మీటర్లు పైన ఉండాల్సిన తీగలు పిల్లలకు అందేలా ప్రమాదకరంగా మారిన దృశ్యం పట్టణ పరిధిలో ప్రజల ప్రాణం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ తీగలు మరియు సంబంధిత సదుపాయాల ను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధించిన సిబ్బంది తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# భక్తి పారవశ్యంలో భవాని మాత -- సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి**





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్ మండలంలోని పెద్దబాయి తండాలో గురువారం శ్రీశ్రీశ్రీ భవాని మాత -- సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తండావాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. బంజారా సమాజ ఆరాధ్య దైవమైన భవాని మాత కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సమాజానికి మార్గదర్శకుడైన సేవాలాల్ మహారాజ్ చూపిన సేవా భావం, మానవతా విలువలు, ధర్మబోధనలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా ఐక్యత, సోదరభావం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు దోహదం చేస్తాయని తెలిపారు. పెద్దబాయి తండా ప్రజలు ఐక్యంగా ఈ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. భవాని మాత ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మార్గం, మాజీ సర్పంచ్ వెంకటేశం,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్, చంద్రమోహన్ గౌడ్, తండా పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్...



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆసుపత్రిలోని అన్ని గదులను పరిశీలించి, రోగులకు ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో ఉండవలసిన అన్ని రికార్డులను పరిశీలించి రికార్డులు అన్నింటిని అప్డేట్ చేసుకోమని వైద్య సిబ్బంది డాక్టర్ను ఆదేశించారు. ప్రసవ గదిని పరిశీలించి ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి, వాటిని అరికట్టే విధానాల గురించి చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రసవాలు జరగాలని అందుకు సిబ్బంది బాగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణ కుమారి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాపారావు, డిటిసి ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక, చేవెళ్ల డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, శంకర్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రేవతి, ఎం ఎల్ హెచ్ పి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రయివేటు, సీబీఎస్ఈ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్‌ను నియమించాలి





**మెదక్ వాస్తవ తెలంగాణ** ప్రయివేటు, సీబీఎస్ఈ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్‌ను నియమించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. ప్రయివేటు, కార్పొరేట్, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్‌ను నియ మించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీ ఆర్‌డీ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని ప్రయివేటు విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, జోగిపేట, నారాయణఖేడ్ ప్రాంతాల్లో వందలాది స్టేట్ బోర్డు, సెంట్రల్ బోర్డ్ ప్రయివేట్ విద్యా సంస్థలు న్నాయని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 16,17 జీఓ యం.ఎస్.నెం 3, 01.05.2018 ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలు అంగవైకల్యం కలిగిన పిల్లలకు సమగ్ర విద్య అందించాలని ఉందని తెలిపారు.వారికి ప్రత్యేక బోధన కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచాలని నిబంధనలు ఉన్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీబీఎస్ఈ ఆఫిలియే షన్ బై లా 2024 మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ఇంక్లూసీవ్ ఎడ్యుకేషన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్పెషల్ ఎడ్యుకేటర్లను నియమించాలని నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో అమలు కావడం లేదన్నారు. ప్రయివేట్ విద్యా సంస్థలు బహుళ అంతస్థుల్లో నడుపుతున్నాయని, ఏ విద్యా సంస్థలో కూడా లిఫ్ట్, ర్యాంపు సౌకర్యం లేదని, ప్రయివేట్ విద్యా సంస్థలు అంగవైకల్యం కలిగిన పిల్లలకు ప్రవేశం కల్పించడంతో పాటు స్పెషల్ ఎడ్యుకేటర్, రిసోర్స్ టీచర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇండివిడ్యువల్ ఎడ్యుకేషన్ ప్లాన్, బ్రెయిలీ, సైన్ లాంగ్వేజ్ బోధన పద్ధతులను అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నా అమలు కావడం లేదని విమర్శించారు. ప్రయివేట్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్‌ను నియమించేంత వరకూ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.బస్వరాజు, నర్సిములు, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్ష?్నలు రాంచందర్, రాజు, సహాయ కార్యదర్శులు కృపవర్, మచ్చేందర్, వెంకన్న జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 43,07,500/- నలబై మూడు లక్షల ఏడు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల ను 58 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజు, నాయకులు సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, వీణ ఇబ్రహీం, మంత్రి ప్రగఢ సత్యనారాయణ, చిరుమర్తి రాజు, మల్లయ్య, గోపాల్, తిరుపతి, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సర్ లో తప్పక పాల్గొనండి - టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కంది మండలం ఏద్దుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి. ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య , ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన గీతం పూర్వ విద్యార్థిని

**ఇంద్రధనస్సు దినపత్రిక పటాన్ చెరు న్యూస్ జూన్ 26** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థిని శివాలి శ్రీవాస్తవ (2016-2020 బ్యాచ్) అసాధారణ ఘనతను సాధించింది. ఆమె మొత్తం 30 గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించి ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నట్టు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివాలి, ఆమె తల్లిదండ్రులు కవితా శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి మరో ఏడు కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను ఇటీవల అధికారికంగా అందుకున్నారు. దీంతో వారి కుటుంబం సాధించిన రికార్డుల సంఖ్య అపూర్వమైన 30కి చేరింది. ఈ ఘనతతో, భారతదేశంలో అత్యధిక గిన్నిస్ ప్రపంచ రికార్డులు కలిగిన వ్యక్తిగా శివాలి నిలిచారు. ఒరిగామి, పేపర్ ఆర్ట్ లో తన అసాధారణ ప్రతిభకు గుర్తింపు పొందిన శివాలి, సృజనాత్మకతను అంకితభావం, కచ్చితత్వం, పట్టుదలతో కూడిన ఒక అద్భుతమైన ప్రయాణంగా మలిచారు. ఆమె తన తల్లిదండ్రులతో కలిసి ఎంతో శ్రద్ధగా లక్షలాది కాగితపు కళాఖండాలను చేతితో రూపొందించి, వాటి కళాత్మక నైపుణ్యానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించారు. శ్రీవాస్తవ కుటుంబానికి ఈ విజయాలు కేవలం రికార్డుల కన్నా ఎంతో ఎక్కువ. సహనం, కళాత్మక అభిరుచి, కఠోర శ్రమ, కుటుంబ సహకార బలానికి నిదర్శనంగా వారి ప్రయాణం నిలుస్తుంది. ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు గీతం నాయకత్వం, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు శివాలికి, ఆమె కుటుంబానికి హృనదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కళ, ఆవిష్కరణ, సృజనాత్మకతల స్ఫూర్తిదాయక సమ్మేళనం ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకొస్తున్న ఆమె విజయాల పట్ల వర్సిటీ వర్గాలు ఎంతో గర్వపడుతున్నాయి. ఆమె మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



# ఆదర్శ్ నగర్ కాలనీ నూతన కమాన్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంషిగూడ డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ ఎంట్రన్స్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన కామన్ (ముఖద్వారం) ప్రారంభోత్సవం కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ ప్రజలందరూ ఐక్యతతో ఉండి కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. బస్తీలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్త కామన్ ను ఏర్పాటుకు సహకరించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ కు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గోపాల్, వెంకట్ నాయక్, పోశెట్టిగౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, నాగేష్ గౌడ్, శివానంద, జనార్ధన్, శ్యామ్, సురేష్, వెంకటరమణ, రాజేందర్, మురళి, రాజు, బసవరాజు, రాహుల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# గణేష్ గడ్డ దేవాలయంలో హుండీ లెక్కింపు





**పటాన్ చెరువాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరువు నియోజకవర్గం,రుద్రారం గ్రామం లో ఉన్న గణేష్ గడ్డ సిద్ధి వినాయక స్వామి దేవాలయంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి రంగారావు, ఆలయ ఈవో లావణ్య, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామి హుండీ 97 రోజులకు లెక్కింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, అనంతరం ఇరువురు మాట్లాడుతూ భక్తులందరికీ సిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు రుద్రారం గ్రామంలో భక్తులకు కొంగు బంగారం వెలిసిన సిద్ధి వినాయక స్వామి గణేష్ గడ్డ ఆలయంలో భక్తులు మనసూర్తిగా సమర్పించుకున్న కానుకలు, 97 రోజులకు సిద్ధి వినాయక స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేయగా వచ్చిన ఆదాయం 29 లక్షల 72,351 రూపాయలు, అన్నదానం హుండీ లెక్కింపు 1,54,838 రూపాయలు, మొత్తం వచ్చిన రూపాయలు 31లక్షల,27,189., ఈ వచ్చిన ఆదాయంతో ఆలయ అభివృద్ధికి , భక్తుల సౌకర్యాల కొరకు ఉపయోగపడేలా చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామం గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది, నలుమూల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు వినాయక స్వామి ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు సంకట చతుర్దశి నాడు ప్రత్యేక అలంకరణలో లక్షలాది మంది భక్తులకు ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్న సిద్ధి వినాయక స్వామి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మరియు భక్తుల సహకారాలతో ఆలయాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

# నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రతిమ సింగ్



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కలు నాటడం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ ,తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

